సాక్షి అనకాపల్లి

బుధవారం : 16 : ఆగస్టు : 2023



నాటకంతో సమాజ చైతన్యం

మునగపాక గ్రామీణ యువజన మందిరం వార్షికోత్సవం సందర్భంగా నాటికలను ప్రదర్శించారు. 8లో



జెండా వందనం

విశాఖ: రేంజ్ కార్యాలయంలో విశాఖ రేంజ్ డీఐజీ విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ జాతీయ పతాకావిష్కరణ చేశారు.



సృజనాత్మకతకు సహకారం

విశాఖ: 'ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ సామర్థ్యాల పెంపుపై వర్క్‌షాప్ పోస్టర్‌ను ఏయూ వీసీ ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు.

న్యూస్‌రీల్

ప్రకృతి అందాలు అద్భుతం



బొర్రా గుహలను సందర్శించిన మంత్రి అమర్‌నాథ్

అనంతగిరి: మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రా గుహల వద్ద ప్రకృతి అందాలు అద్భుతమని రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కుటుంబ సమేతంగా బొర్రా గుహలను తిలకించారు. గోస్తనీ నదిపై ఏర్పాటు చేస్తున్న రోప్‌వే పనులను పరిశీలించారు. ఆయన వెంట యువజనవిభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, అరకు మార్కెట్‌కమిటీ చైర్మన్ కిల్లో రాజారమేష్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కిరణ్, మండల కార్యదర్శి డానియేలు ఉన్నారు.

స్టీల్‌ప్లాంట్‌కు రూ.1,927 కోట్ల రికార్డు టర్నోవర్



ప్రసంగిస్తున్న స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌లో స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఉక్కు త్రిష్టా మైదానంలో జరిగిన కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్ జెండా ఎగురవేసి సీఐఎస్ఎస్ సిబ్బంది గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జులైలో రూ.1,927 కోట్ల రికార్డు టర్నోవర్ సాధించామన్నారు. ఈనెలలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్ పునఃప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్లు డి.కె. మహంతి, ఎ.కె.బాగ్చీ, ఎస్.సి.పాండే, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.కరుణరాజు, వీఎంఎస్ అధ్యక్షురాలు నుపూర్ భట్, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ అత్తార్ మహ్మద్ హనీఫ్‌తో పాటు వివిధ కార్మిక సంఘాలు, అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

ఎన్జీ రంగా వర్సిటీ పాలక మండలిలో ఎంపీకి స్థానం

- సభ్యురాలిగా మాధవి నియామకం



చింతపల్లి: ఆచార్య ఎన్‌జీరంగా వర్సిటీ పాలక మండలిలో అరకు ఎంపీ గొడ్డేటి మాధవికి సభ్యురాలిగా స్థానం లభించింది. ఆచార్య ఎన్‌జీరంగా విశ్వవిద్యాలయానికి పూర్తిస్థాయి పాలకమండలిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. రెండేళ్ల పాటు కొనసాగనున్న మండలిలో ఎంపీ మాధవికి అవకాశం దక్కింది. ఈమె నియామకంగతో స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మరింత ప్రగతి సాధించే అవకాశం ఉంది.

ఓవర్ లోడుతో బెంబేలెత్తించిన లారీ



అచ్యుతాపురం కూడలిలో లారీలను ఆపిన పోలీసులు



జారి పడే స్థితిలో ఉన్న రాళ్ల లోడుతో లారీ

అచ్యుతాపురం (అనకాపల్లి): అనకాపల్లి–అచ్యుతాపురం మార్గంలో రాత్రి వేళల్లో పరిశ్రమల ఉత్పత్తులతోపాటు, ముడి సరుకుల కోసం పరిమితికి మించిన లోడుతో లారీలో రవాణా జరుగుతోంది. సోమవారం రాత్రి పెద్ద పెద్ద రాళ్లతో వెళ్తున్న లారీ.. వాహనదారులను బెంబేలెత్తించింది. లారీ పైభాగంలో జారి పోయే స్థితిలో ఉన్న రాళ్లు, వాహన లోడ్‌పై డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతకాయల శివాజీ, సీఐటీయూ మండల కన్వీనర్ సోమునాయుడు ఫోన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వాహనాలను ఆపి, వారికి సూచనలిచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిణామాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

పల్లెలు.. ప్రగతి వీచికలు



జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్నదొర, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎస్పీ మురళీకృష్ణ

- సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి కల్పనకు పెద్దపీట
- విద్య, వైద్యం, వ్యవసాయంలో నూతన పోకడలు
- పేదలందరికీ గూడు కల్పించడంలో ముందంజ
- జిల్లాలో 118 పరిశ్రమల ద్వారా 64 వేల మందికి ఉపాధి
- మరో 35 పరిశ్రమల ఏర్పాటుతో 1.06 లక్షల ఉద్యోగాలు
- స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్నదొర



పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర



మాట్లాడుతున్న రాజన్నదొర

సాక్షి, అనకాపల్లి: ప్రతీ పల్లె ప్రగతిపథంలో దూసుకెళ్తోంది. సంక్షేమం, అభివృద్ధి, మౌలిక వసతులు, ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తూ సామాజిక, ఆర్థిక స్వావలంబన కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. వీటన్నింటినీ ప్రతిఫలించేలా 77వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి డిప్యూటీ సీఎం ప్రశంసా పత్రాలు అందించారు. ఒక ఉత్తమ సేవాపతకం, 6 సేవాపతకాలు, 423 మంది ఉద్యోగులకు మెరిట్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల ప్రాణత్యాగ ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన ఈ నాలుగేళ్లలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. జిల్లాలో అమలవుతున్న పథకాలు, వివిధ శాఖల ప్రగతిని వివరించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇంటింటి సర్వే ద్వారా 5.35 లక్షల కుటుంబాల నుంచి వచ్చిన వినతులు 98.4 శాతం పరిష్కరించామన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా 7,680 వినతుల వస్తే వాటిలో 6,155 వినతులు ఇప్పటికే పరిష్కారమైనట్టు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 522 గ్రామ, వార్డు సచివాలయాల్లో 1,593 పనులను గుర్తించి, 1,463 పనులకు రూ.55.75 కోట్ల నిధులు మంజూరు చేశామన్నారు.

- జిల్లాలో 118 ప్రధాన పరిశ్రమల ద్వారా 64 వేల మందికి ఉపాధి కల్పించామని, రూ.40 వేల కోట్ల పెట్టుబడితో ఇవి పనిచేస్తున్నాయన్నారు. మరో 35 పరిశ్రమలను రూ.లక్షా 80 వేల కోట్ల పెట్టుబడితో లక్షా 6 వేల మందికి ఉపాధి కల్పించేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. ఎంఎస్ఎంఈ ద్వారా 63,771 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు.
- వ్యవసాయ శాఖలో రైతు భరోసా పథకం ద్వారా 2 లక్షల 59 వేల 549 రైతు కుటుంబాలకు రూ.1462.60 కోట్ల మేర పెట్టుబడి సాయం, డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా 419 గ్రూపులకు రూ.9.34 కోట్ల రాయితీతో ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల పంపిణీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల కింద 20,451 మంది రైతులకు రూ.3.70 కోట్లు అందించినట్టు తెలిపారు.
- ఉద్యానవన బిందుసేద్యం శాఖలో రూ.2.25 కోట్లతో 15 శీతల గిడ్డంగులు, పశు సంవర్ధక శాఖలో రాజన్న పశువైద్యం ద్వారా చికిత్స, 446 ఆర్‌బీకేల ద్వారా 3,100 పశు విజ్ఞానబడులు నిర్వహించామన్నారు.
- వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకంలో 10,750 మత్స్యకార కుటుంబాలకు రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.10.75 కోట్ల వేట విరామ భృతి.. 3,273 మంది మత్స్యకారులకు మత్స్యకార పింఛను
- అటవీ శాఖలో గ్రీన్ మిలియన్ కార్యక్రమం పేరిట ఇప్పటివరకు నాటిన మొక్కలు 16.33 లక్షలు
- వైఎస్సార్ ఆసరాలో 31,879 సంఘాలకు రూ.745.14 కోట్ల రుణమాఫీ, వైఎస్సార్ సున్నా వడ్డీ పథకంలో 36,601 గ్రూపులకు 71.344444 కోట్ల వడ్డీ రాయితీ, చేయూత ద్వారా మూడు విడతల్లో లక్షా 15 వేల 101 మంది మహిళలకు మూడు విడతల్లో రూ.582.85 కోట్లు మంజూరు
- జగనన్న తోడు పథకంతో 94,597 మంది చిరు వ్యాపారులకు రూ. 97.01 కోట్ల వడ్డీలేని రుణాలు.. కల్యాణమస్తు, షాదీ తోఫాలో 1,133 మందికి రూ.6.78 కోట్ల లబ్ధి
- ఉపాధి హామీ పథకంలో 2.83 లక్షల మంది వేతనదారులకు రూ.257.28 కోట్లతో 96.40 లక్షల పనిదినాలు
- అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా ఏడాదిలో 75 చెరువులు, మొత్తంగా 122 చెరువుల్ని అభివృద్ధి చేయడంతో రాష్ట్రంలో జిల్లాకు ప్రథమ స్థానం
- వైఎస్సార్ సంపూర్ణ పోషణలో 18,348 మంది గర్భిణులు, బాలింతలకు ఇంటి వద్దే రేషన్ సరకులు పంపిణీ.. 22,814 మంది పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లీష్ మాధ్యమ బోధన
- వైఎస్సార్ నేతన్న నేస్తం ద్వారా 2023–24కి 270 చేనేత కుటుంబాలకు రూ.64.84 లక్షల ఆర్థిక సాయం.. 2,593 మంది చేనేత కార్మికులకు నెలకు రూ.2,750 చొప్పున పింఛన్లు
- బియ్యం కార్డుదారుని ఇంటి వద్దే 374 మొబైల్ వాహనాల ద్వారా నిత్యావసర సరకులు పంపిణీ.. ఖరీఫ్, రబీ సీజన్లలో జిల్లాలోని ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి 32,888 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- జిల్లాలో 377 వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు శాశ్వత భవనాల నిర్మాణం.. ఆరోగ్యశ్రీలో పథకంలో జిల్లాలోని 5.27 లక్షల లబ్ధిదారుల్లో 1.25 లక్షల మందికి రూ.255.36 కోట్లతో వైద్యం, శస్త్ర చికిత్సలు..
- అమ్మఒడి పథకం ద్వారా 1.51 లక్షల మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.226.30 కోట్లు జమ.. జగనన్న విద్యా కానుక ద్వారా 1.23 లక్షల కిట్లు పంపిణీ.. నాడు–నేడు రెండో దశలో రూ.256 కోట్లతో 605 స్కూళ్ల ఆధునికీకరణ
- జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా 2.54 లక్షల ఇళ్లకు రూ.135.92 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు
- జగనన్న కాలనీల్లో 611 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణానికి రూ.11 కోట్లతో నీటి వసతి.. శాశ్వత నీటి సరఫరా కోసం రూ.172 కోట్ల అంచనాతో 659 పనులు
- 462 గ్రామ సచివాలయాలకు భవనాలు మంజూరు కాగా 249 భవనాల నిర్మాణం పూర్తి.. 438 ఆర్బీకేలకు సొంత భవనాలు మంజూరవగా, 156 పూర్తి.. వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలకు 377 భవనాలు మంజూరు చేయగా 77 పూర్తి
- పీఎంజీఎస్‌వై పథకంలో రూ.47.57 కోట్లతో 72.40 కి.మీ. మేర 12 రహదార్ల నిర్మాణ పనులు పూర్తి.. గ్రామీణ రోడ్ల అనుసంధాన పథకంలో రూ.45 కోట్లతో 24 రోడ్ల నిర్మాణం
- రూ.500 కోట్లతో మాకవరపాలెంలో చురుగ్గా మెడికల్ కాలేజీ పనులు
- పెద్దేరు రిజర్వాయర్ కాలువల ఆధునికీకరణ పనులకు రూ.84.40 కోట్లు.. దీంతో 15,105 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ
- పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా 58,571 ఇళ్లు మంజూరు కాగా 34,280 ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. వీటిలో 14,344 ఇళ్లు పూర్తి.. ఇప్పటివరకు రూ.1054.27 కోట్లు కేటాయింపు. ఏపీ టిడ్కో ద్వారా రూ.533 కోట్లతో 6 ప్రాంతాల్లో 6,184 గృహాలు మంజూరవగా 5,848 గృహాల నిర్మాణం పూర్తి
- ఉచిత విద్యుత్ పథకం ద్వారా 41,665 వ్యవసాయ కనెక్షన్లకు 9 గంటల ఉచిత విద్యుత్.. 789 జగనన్న కాలనీలలో 12,474 గృహాలకు విద్యుదీకరణ, 200 యూనిట్లలోపు వినియోగించిన ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులకు రూ.9.09 కోట్ల సబ్సిడీ

ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు

జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాలపై ఆయా శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. మొత్తం 22 శకటాలు పాల్గొన్నాయి. వైద్యశాఖ ప్రదర్శించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్ (ఫ్యామిలీ డాక్టర్) శకటం ప్రథమ, విద్యా శాఖ శకటం ద్వితీయ, పశు సంవర్ధక శాఖ శకటం తృతీయ స్థానాల్లో నిలిచాయి.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. గిరిజన సంప్రదాయ థింసా నృత్యం, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ యోగా, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అదుపు చేస్తారనే అంశంపై ఫైర్ సిబ్బంది ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సబ్బవరానికి చెందిన కేజీబీవీ పాఠశాలకు ప్రథమ, అనకాపల్లి డీఏవీ పబ్లిక్ స్కూల్ ద్వితీయ, వడ్డాది కేజీబీవీ స్కూల్ తృతీయ బహుమతులు సాధించాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్ రాజ్, డీఆర్వో అనిత, అడిషనల్ ఎస్పీలు విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, అదీప్‌రాజ్‌సింగ్ రాణాలు పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయం ప్రదర్శనను తిలకిస్తున్న అతిథులు



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



విద్యార్థుల విన్యాసాలు



ప్రథమ బహుమతి పొందిన విలేజ్ క్లినిక్ శకటం

ఢిల్లీకి ఫుల్ డిమాండ్!

- రెండ్రోజుల ముందు టికెట్లు దొరకని పరిస్థితి
- ఆ తర్వాత ముంబై విమానాలకు గిరాకీ
- 90 శాతానికి పైగా ఆక్యుపెన్సీ రేషియో
- అంతర్జాతీయ కనెక్టివిటీ ఉండడమే కారణం



సాక్షి, విశాఖపట్నం: విశాఖపట్నం–ఢిల్లీల మధ్య నడిచే విమానాలకు ఫుల్ డిమాండ్ ఉంటోంది. మరే విమాన సర్వీసుకు లేని ప్రయాణికుల తాకిడి వీటికి కనిపిస్తోంది. ఈ రెండు నగరాల మధ్య రోజుకు ఐదు సర్వీసులు నడుస్తున్నాయి. ఇవి ఉదయం 8.15 నుంచి రాత్రి 9.50 గంటల వరకు తిరుగుతున్నాయి. వీటిలో సీట్లు 95 శాతానికి పైగా నిండుతున్నాయి. ఒక్కోసారి ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) 100 శాతం కూడా ఉంటోంది. ఈ పరిస్థితుల్లో విశాఖపట్నం నుంచి ఢిల్లీ వెళ్లేందుకు రెండు రోజుల ముందుగా టికెట్లు దొరకడం లేదు. ఆ తర్వాత స్థానం విశాఖపట్నం–ముంబై విమాన సర్వీసులకు ఉంది. ఈ రెండు నగరాల మధ్య 90 శాతం పైగా ఓఆర్ ఉంటోంది. ఈ విమాన సర్వీసులకు కూడా ఒకట్రెండు రోజుల ముందుగా టికెట్లు లభించని పరిస్థితి ఉంది. ఇక విశాఖపట్నం–సింగపూర్ సర్వీసుకు కూడా మంచి గిరాకీ కనిపిస్తోంది.

ఈ విమాన సర్వీసుకు 80 శాతం వరకు ఆక్యుపెన్సీ కనిపిస్తోంది. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సింగపూర్‌కు ఒక్క ఇంటర్నేషనల్ సర్వీసు మాత్రమే నడుస్తోంది. అందువల్ల ఇతర దేశాలకు వెళ్లాలంటే విశాఖ నుంచి నేరుగా విమానాలు లేవు. ఢిల్లీ, ముంబైల నుంచి ప్రపంచంలోని పలు దేశాలకు కనెక్టివిటీ ఉంది. దీంతో ఇక్కడ నుంచి డొమెస్టిక్ సర్వీసుల్లో ఢిల్లీ, ముంబైలకు వెళ్లి అక్కడ నుంచి ఆయా దేశాలకు విమానాల్లో చేరుకుంటున్నారు. ఫలితంగా ఈ విశాఖ విమానాశ్రయం నుంచి దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబైలకు వెళ్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రధానంగా ఉమ్మడి ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఉద్యోగ, వ్యాపార అవసరాలతో పాటు పర్యాటకంలో భాగంగా పెద్ద సంఖ్యలో విదేశాలకు రాకపోకలు సాగించే వారున్నారు. దీంతో ఈ నగరాల మధ్య ప్రయాణికుల రద్దీ పెరగడానికి దోహదపడుతోంది. విశాఖ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే విమానాల్లో ఢిల్లీ, ముంబై సర్వీసులకు అధిక డిమాండ్ ఉండడానికి ఇదే కారణమని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎస్. రాజారెడ్డి 'సాక్షి'కి చెప్పారు. మరోవైపు విశాఖపట్నం విమానాశ్రయం నుంచి ప్రయాణికుల రద్దీకనుగుణంగా తగినన్ని సర్వీసులు పెంచేందుకు విమానాల కొరత ఉందని విమానయాన నిపుణులు చెబుతున్నారు.

పోలీస్ మెడల్ గ్యాలెంట్రీ అవార్డు



అచ్యుతాపురం (అనకాపల్లి): విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నుంచి పోలీస్ మెడల్ గ్యాలెంట్రీ అవార్డు తీసుకుంటున్న ముత్యాల నాని.. అచ్యుతాపురం మండలంలోని ఎం.జగన్నాథపురానికి చెందిన ఆయన విశాఖపట్నం పోలీస్ గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేస్తున్నారు.

ఉత్తమ మోడల్ స్కూల్‌గా మంచాల



చీడికాడ: పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించినందుకు మంచాల మోడల్ స్కూల్ ఉత్తమ అవార్డుకు ఎంపికయింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి పురస్కారం అందుకున్నారు. శతశాతం ఉత్తీర్ణత సాధించిన విభాగంలో తమ పాఠశాల ఎంపికైనట్టు ఆమె చెప్పారు.

ఒక్క సెంటు కూడా ప్రభుత్వ స్థలం కాదు



మాట్లాడుతున్న కె.ప్రసాద్‌రాజు తదితర రైతులు

కశింకోట: విసన్నపేట వద్ద 195–2 సర్వే నెంబర్‌లోని భూముల్లో ఒక సెంటు కూడా ప్రభుత్వ భూమి లేదని, అంతా ప్రైవేటు పట్టా భూమి అని రైతులు కె.ప్రసాద్‌రాజు, జీ.వి.వి.రమణమూర్తి రాజు, జీ.వి. ఎస్.రమణమూర్తిరాజు స్పష్టం చేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ భూములను సోమవారం పరిశీలించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విసన్నపేటలోని భూముల ప్రాంతంలో మంగళవారం సాయంత్రం రైతులు విలేకరులతో మాట్లాడారు. సర్వే నెంబర్ 195–2లో 609 ఎకరాల పట్టా భూములున్నాయన్నారు. వీటిలో 49 ఎకరాల పంట భూములను దిగువన రంగబోలు జలాశయ నిర్మాణం కోసం ప్రభుత్వం సేకరించిందన్నారు. అది పోనూ 559 ఎకరాల పంట భూమి ఉందన్నారు. దీనిలో 84 ఎకరాలు చదును చేశామని, మిగిలిన భూమి అంతా రైతుల వద్ద ఉందన్నారు. తమ భూమిని తాము అభివృద్ధి చేసుకుంటుంటే పవన్ కల్యాణ్ వచ్చి తమకు ఇబ్బంది కలిగించడం శోచనీయమన్నారు. ఎవరు ఫిర్యాదు చేశారని ఇక్కడకు వచ్చారని ప్రశ్నించారు. ఇందుకు తమ నుంచి అనుమతి కూడా లేదన్నారు. ఆయనకు స్టార్‌డమ్ ఉండటం వల్ల కేసు పెట్టలేని స్థితిలో ఉన్నామని, దీనివల్ల భూములను నమ్ముకున్న రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పర్యటన వల్ల సమస్య జటిలమై రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తాము ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించలేదన్నారు. వాగులు, వంకలు ఆక్రమించలేదన్నారు. ఎస్సీల భూములు ఆక్రమించలేదన్నారు. అసైన్డ్ భూములు పొందిన ఎస్సీల అనుమతితో ప్రవేశంలో రోడ్డును వెడల్పు చేశామన్నారు. అది కూడా ప్రభుత్వ భూమిగా పేర్కొనడంతో దాని జోలికి వెళ్లలేదన్నారు. అయినప్పటికీ రాజకీయ ప్రయోజనాల కోసం పవన్ కల్యాణ్, టీడీపీ వారు తమను ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. 400 ఎకరాలకు సంబంధించి సంపూర్ణంగా డాక్యుమెంట్లు ఉన్నాయన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించామన్నారు.

మంత్రి గుడివాడకు సెంటు భూమి లేదు

విసన్నపేట భూములతో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు ఎటువంటి సంబంధం లేదని, కనీసం సెంటు భూమి కూడా ఇక్కడ ఆయనకు లేదన్నారు. ఆయన పేరు చెప్పి తమను ఇబ్బంది పెడుతున్నారన్నారు. తమకు రాజకీయాలతో సంబంధం లేదన్నారు. అన్ని అనుమతులు వచ్చాక భూములు అభివృద్ధి చేస్తామన్నారు. నవ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ విజయకుమార్, రైతులు తదితరులు మాట్లాడారు.

విశాఖ అభివృద్ధిపైనే ప్రత్యేక దృష్టి

మేయర్ గొలగాని హరివెంకటకుమారి



జీవీఎంసీలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ అధికారులు

డాబాగార్డెన్స్ (విశాఖ): నగర సమగ్ర ప్రగతికి సమష్టిగా కృషి చేస్తున్నామని మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కమిషనర్ సాయికాంత్‌వర్మతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ 2022–23 ఏడాదికి సంబంధించి 1018 పనులను రూ.181.72 కోట్లతో చేపట్టగా.. ఇందులో 455 పనులను రూ.61.57 కోట్లతో పూర్తి చేశామన్నారు. 105 పనులు పురోగతిలో ఉన్నాయని, 87 పనులు ఆరంభ దశలో, 371 పనులు టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు. రూ.4.60కోట్లతో 20 బస్సు షెల్టర్ల నిర్మాణాలు ప్రారంభించగా.. 12 పూర్తయ్యాయని తెలిపారు. 19 ప్రధాన రహదారులను విస్తరించేందుకు రూ. 117.23 కోట్ల ప్రతిపాదించామని.. ఇందులో 11 టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్–2023లోలో మొదటి స్థానం సాధనే లక్ష్యంగా జీవీఎంసీ కృషి చేస్తోందన్నారు. అనంతరం విధుల్లో ప్రతిభ చూపిన పలువురు ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. జీవీఎంసీ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డిప్యూటీ మేయర్ కె.సతీష్, కార్పొరేటర్లు బిపిన్‌కుమార్ జైన్, కోడూరు అప్పలరత్నం, అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, వి.సన్యాసిరావు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు అవార్డులు



అనకాపల్లిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పీడిక రాజన్నదొర నుంచి అవార్డులు అందుకుంటున్న పశుసంవర్థక శాఖ జేడీ ప్రసాదరావు.



డీఈవో వెంకట లక్ష్మమ్మ, డీఎంహెచ్‌వో హేమంత్, డీఆర్వో అనిత, ఆర్డీవో చిన్ని కృష్ణ, డీఎల్‌డీవో మంజులావాణి, డీపీవో శిరీషరాణి, ఏపీఈపీడీసీఎల్ జెడీఎం హరినాథ్, ప్రకృతి వ్యవసాయ అధికారి లచ్చన్న, డీపీఆర్వో సాయిబాబా, యలమంచిలి మున్సిపల్ కమిషనర్ కె.వీరయ్య



సీఐ తాతారావు, ఎస్‌బీ సీఐ చంద్రశేఖర్, నర్సీపట్నం సీఐ గణేష్, నాతవరం తహసీల్దార్ శ్రీనివాసనాయుడు, కె.కోటపాడు తహసీల్దార్ రమేష్‌బాబు, ఎస్.రాయవరం ఎంపీడీవో రామచంద్రమూర్తి, 108 పైలెట్ పి.రాము, ఆర్మ్‌డ్ డీఎస్పీ నాగేశ్వరరావు



ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ నుంచి అవార్డును అందుకుంటున్న అచ్యుతాపురం ఏఈఈ బుద్ధ కృష్ణ

జయహో భారత్



జాతీయ జెండా ఎగురవేస్తున్న దంతులూరి దిలీప్‌కుమార్

చోడవరం: జయహో భారత్ అంటూ... చోడవరం పట్టణమంతా హోరెత్తిపోయింది. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా సీడీవీఎం కమ్యూనిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఫ్రీడమ్ ర్యాలీ ప్రజల్లోని దేశభక్తిని చాటింది. అన్ని కాలేజీలు, స్కూల్ విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజలు వందలాదిగా తరలివచ్చి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. తొలుత చోడవరం డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో 500 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శన ర్యాలీని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ జెండా ఊపి ప్రారంభించారు. దేశానికి విద్యార్థులు, యువతే కీలకమని, వారంతా సన్మార్గంలో నడిచి దేశ ఖ్యాతిని అన్ని రంగాల్లో ఇనుమడింపజేయాలని ఆయన అన్నారు. ఈ ర్యాలీకి మద్దతుగా జాతీయ జెండాలు ధరించి పెద్ద ఎత్తున యువకులు బైక్ ర్యాలీ చేశారు. మెయిన్‌రోడ్డు కాలేజీ జంక్షన్, పాత బస్టాండ్, ఆర్టీసీ కాంప్లెక్స్, కొత్తూరు జంక్షన్ మీదుగా శివాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. వందలాది మంది పాల్గొనడంతో భారత్ మాతాజీ జై అంటూ యువత, విద్యార్థులు కేరింతలు కొట్టారు. సీడీవీఎం కమ్యూనిటీ ప్రతినిధి కొప్పాక రాజేష్, ఫోరం ఫర్ బెటర్ చోడవరం ప్రతినిధులు ఆర్క్ ప్రసాద్, టీవీ రమణ మాస్టారు, రిటైర్డ్ ఆర్జేడీ తిరుపతిరావు పాల్గొన్నారు.



విద్యార్థులకు మిఠాయిలు పంచుతున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



విశాఖ జిల్లా కోర్టులో పతాకావిష్కరణ

కలెక్టరేట్‌లో..

తుమ్మపాల: కలెక్టర్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి జాతీయ పతాకం ఆవిష్కరించారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన యోధులు గురించి విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన వివరించారు. మిఠాయిలు పంచిపెట్టారు. జేసీ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, డీఆర్వో అనిత, సీపీవో జి.రామారావు, ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో..

విశాఖలీగల్: జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. కార్యక్రమంలో విశాఖ న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.రాంబాబు, కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు ఎస్.కృష్ణమోహన్, పి.నర్సింగరావు, బైపా అరుణ్ కుమార్, రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు కె.రామ జోగేశ్వరరావు, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి శ్రీదేవి, ఇతర న్యాయమూర్తులు ఎం.వెంకటరమణ, న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి.శేషమ్మ పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

అనకాపల్లి టౌన్: స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. ఎస్పీ కె.వి.మురళీకృష్ణ జాతీయ జెండాను ఎగురవేసి, సెల్యూట్ చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్యమన్నారు. వారి త్యాగాలను గుర్తుచేసుకుని వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. దేశభక్తి భావాన్ని చాటుతూ భావితరాలు ఆ దిశగా నడిచేలా సమష్టిగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అడిషనల్ ఎస్పీ(పరిపాలన) బి.విజయభాస్కర్, క్రైం ఎస్పీ సత్యనారాయణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

అనకాపల్లి టౌన్: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాకారం చేశారని, గ్రామ/వార్డు సచివాలయాల వ్యవస్థతో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్ అన్నారు. స్థానిక రింగ్‌రోడ్డులో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. జాతీయ జెండాను దిలీప్‌కుమార్ ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో గ్రామీణ ప్రజలు ప్రభుత్వ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసేవారని, నేటి పాలనలో గ్రామానికి అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ సంక్షేమ పథకాల రూపంలో రూ.2 లక్షల కోట్లు డీబీటీ పద్ధతి ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందించిన ఘనత ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో పట్టణ సచివాలయాల కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ ఎన్టీఆర్ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ జి.రామ్మూర్తి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణఅప్పారావు, పార్టీ రాష్ట్ర యువజ విభాగం కార్యదర్శి పలకా రవి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, యువజన విభాగం పట్టణాధ్యక్షుడు జాజుల రమేష్ పాల్గొన్నారు.



చోడవరంలో 500 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న వందలాది ప్రజానీకం



అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారిణి ముత్యం లక్ష్మిని అభినందిస్తున్న విప్ ధర్మశ్రీ



జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

APS RTC

టెండరు ప్రకటన

APSRTC ... Schedule Download: Start Date & Time: 18.08.2023, 10:30 hrs, End Date & Time: 29.08.2023, 17:00 hrs. (2) Tenders submission Date & Time (Off-line): 30.08.2023, 10:30 hrs to 14:00 hrs, at Executive Director Office, ... Vizianagaram (3) Tenders Opening Date & Time (Off-line): 30.08.2023, 15:00 hrs, at Executive Director Office, ... Vizianagaram. ... www.apsrtc.ap.gov.in ... Tenders ... APSRTC ...



అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో ఆకట్టుకున్న స్వచ్ఛ సర్వేక్షణ్ శకటం



కాపు నేస్తం లబ్ధిదారులకు చెక్కు పంపిణీ



లబ్ధిదారుకు మత్స్యసంపద వాహనం అందిస్తున్న దృశ్యం



సాంస్కృతిక కార్యక్రమాల్లో మొదటి బహుమతి పొందిన సబ్బవరం కేజీబీవీ స్కూల్ విద్యార్థులు

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR LOAN

■ PLOTS ON LOAN: VMRDA/VUDA ప్లాట్లు లోన్ సదుపాయముతో అమ్మకమునకు కలవు. ఆనందపురం ఫ్లవర్ మార్కెట్ రోడ్, రెడీ టు కన్‌స్ట్రక్షన్, ఫోన్: 73308 11149 [V-2809]

R/E WANTED

■ ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు 1.25 ఎకరాల స్థలంలో 40 వేల చదరపు అడుగుల బిల్డింగ్ గాజువాక, కూర్మన్నపాలెం, సుజాతనగర్, పెందుర్తి పరిసరాలలో లీజు పద్ధతిలో కట్టి ఇచ్చుటకు ఆసక్తి గలవారు సంప్ర: 81799 79326 [V-10972]

Services

ASTROLOGY

■ శ్రీ సాయిదుర్గా జ్యోతిష్యాలయం : 8సం॥లు స్థిరంగా ఉన్నారు. మీ ఎటువంటి సమస్యలకైనా కొద్ది రోజులలో శాశ్వత పరిష్కారం. SR షాపింగ్ మాల్ ప్రక్కన, కొత్త గాజువాక. ఫోన్: 77022 01190 [V-780470]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V-10745]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-788204]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ ✆ 99481 66555 [B-1193214]

SEPTIC TANK CLEAN

■ సుధాకర్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా 10 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్: 98488 06516, 90149 03518 [V-2091]

Wanted

■ సెక్యూరిటీ గార్డ్స్ (M) : వైజాగ్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 12 గం॥ డ్యూటీకి 10 వేలు నుంచి 12 వేలు వరకు. అర్హత : టెన్త్ పాస్. రూం ఫ్రీ. ఫోన్: 77804 78285, 83092 89784 [V-2088]

■ NAD ప్రముఖ విద్యా సంస్థలో 2 సం॥ అనుభవం ఉన్న 25 to 35 years Lady Coordinator కావలెను. అర్హత : డిగ్రీ. CV Send: abcindia729@gmail.com ఫోన్: 97010 39939 [V-797263]

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, రిసెప్షనిస్ట్‌లు, డేటా ఎంట్రీ, 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, B.Tech, ITI అన్ని గ్రూపులు కావలెను. రూం + భోజనం. ఫోన్ :75697 08799, 74162 10260 [V-776784]

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221515]

■ హైదరాబాదులో ఉద్యోగ అవకాశాలు M/F కేర్‌టేకర్స్ కావలెను. Age 21-45, Salary 16-20 వేలు, భోజన వసతి ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు. ఆసక్తి కలవారు కింది నెంబర్‌కి కాల్ చేయండి. 8106628388 [G-877]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K, ఏజెంట్ కమీషన్ 3K ఫోన్ : 9848571888 [HA-502]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

అనకాపల్లి : 9010546644

యలమంచిలి : 9951602901

చోడవరం : 9010210265

నర్సీపట్నం : 9010234557

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా

నాలుగు లైన్లు రూ.475/-

అదనపు లైను రూ.100/-

సమాజ చైతన్యానికి నాటక రంగం దోహదం





కొరడా నాటికలోని సన్నివేశాలు

- కళా రంగానికి గ్రామీణ యువజన మందిరం సేవలు అభినందనీయం
- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్

మునగపాక: కళారంగాన్ని బ్రతికించడంలో గ్రామీణ యువజన మందిరం అందిస్తున్న సేవలు అభినందనీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ కొనియాడారు. గ్రామీణ యువజన మందిరం 57వ వార్షికోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన నాటిక ప్రదర్శనలను ఆయన మంగళవారం రాత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుమరుగైపోతున్న నాటక రంగాన్ని ప్రోత్సహించడంలో గత కొన్నేళ్లుగా యువజన మందిరం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. సమాజానికి మేలు చేకూర్చే, చైతన్యం కలిగించే నాటికలు, నాటకాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా ఏటా నాటిక ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువజన మందిరం గౌరవ అధ్యక్షుడు సూరిశెట్టి రాము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, సర్పంచ్ దిమ్మల అప్పారావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దాడి ముసిలినాయుడు, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, పార్టీ అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు, పెద్దలు సూరిశెట్టి కన్నారావు, కాండ్రేగుల జగ్గారావు, పెంటకోట గిరిబాబు, అలంక సూర్యప్రకాశరావు, సాంస్కృతిక విభాగం డైరెక్టర్ పెంటకోట విజయ్, కార్యదర్శి ఆడారి సోమశేఖర్, ఉపాధ్యక్షుడు దాడి అప్పలనాయుడు, కోశాధికారి దాడి సాంబశివ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు

గ్రామీణ యువజన మందిరం వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం రాత్రి నందీశ్వర తులసీ వేదికపై ప్రదర్శించిన నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన సిరిమువ్వ కల్చరల్ వారు ప్రదర్శించిన కొరడా నాటిక అందరినీ అలరించింది. నాటికలోని నటీనటులు మెరుగైన ప్రదర్శన ఇచ్చారు. నాటికకు శ్రీ మంజునాథ రచన, దర్శకత్వం వహించారు. ద్వితీయ ప్రదర్శనగా హక్కు నాటిక ఆలోచనలిన రేకెత్తించింది. మునగపాకకు చెందిన యువ రచయిత ఆడారి సోమశేఖర్ రచించిన ఈ నాటికకు శ్రీ మంజునాథ దర్శకత్వం వహించారు. నాటిక ప్రదర్శనలను తిలకించేందుకు ప్రేక్షకులు భారీగా తరలివచ్చారు.

జనం లేరా..? వెయిట్ చేయండి..

- పార్టీ శ్రేణులపై చంద్రబాబు అసహనం
- జన సమీకరణకు నానాయాతన పడిన నాయకులు
- బాబు యాత్రతో బీచ్‌లో ఇబ్బందులు పడ్డ సందర్శకులు
- విజన్ పేరుతో మరో మోసానికి తెర తీసిన చంద్రబాబు
- ప్రశ్నలడిగేవారిని ప్రత్యేకంగా నియమించిన వైనం



ప్రతిజ్ఞ చేస్తున్న టీడీపీ కార్యకర్తలు

సాక్షి, విశాఖపట్నం: 'ఏందయ్యా ఇది.. ముందే చెప్పాను కదా.. అయినా జనాల్ని తీసుకురాలేకపోయారా.? త్వరగా బీచ్ రోడ్ నింపండి. అప్పుడే చెప్పండి.. బయటికి వస్తాను...' పార్టీ నాయకులపై టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు గరం గరమయ్యారు. ఇండియా విజన్–2047 కార్యక్రమం పేరుతో మరో మోసపూరిత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు చంద్రబాబు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు విశాఖ చేరుకున్నారు. సాయంత్రం 4 గంటలకు బీచ్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి పాదయాత్రగా ప్రారంభం కావాలి. కానీ.. నోవాటెల్ లో బసచేసిన చంద్రబాబు.. అక్కడకి జనం రాలేదని తెలుసుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నాయకుల్ని పిలిచి.. జన సమీకరణకు ఇంకా ఎంతసేపు టైం కావాలని అసహనం వ్యక్తం చేశారు. జనం నిండిన తర్వాతే వస్తానని చెప్పడంతో నేతలు హడావుడిగా పార్టీ శ్రేణులతో రోడ్డు నింపారు. అనంతరం తాపీగా బయటికి వచ్చిన బాబు.. గంటన్నర ఆలస్యంగా పాదయాత్ర మొదలు పెట్టారు.

సందర్శకులకు ఇబ్బందులు

స్వాతంత్ర్య దినోత్సవం రోజున సందర్శకులు భారీగా బీచ్‌కు వచ్చారు. అయితే.. చంద్రబాబు కార్యక్రమం కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సాయంత్రం 4 తర్వాత యథావిధిగా రాకపోకలు సాగిస్తామని పోలీసులు పర్యాటకులకు సర్ది చెప్పారు. కానీ చంద్రబాబు ఆలస్యంగా మొదలు పెట్టడంతో సందర్శకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సెలవు రోజున ఇలా ఇబ్బంది పెట్టే కార్యక్రమాలేంటంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పల్లా.. ఫొటోలకు ఎరేంజ్ చెయ్...

పాదయాత్రగా వెళ్తున్న బాబుతో ఫొటోలు దిగేందుకు స్థానికులెవ్వరూ రాకపోవడంతో ఆయన విస్తుపోయారు. వెంటనే స్థానిక నేత పల్లా శ్రీనివాసరావుని పిలిపించి.. పాదయాత్ర చప్పగా సాగుతోందనీ.. వివిధ వర్గాల వారు వచ్చి ఫొటోలు తీసుకునేలా ఎరేంజ్ చేయాలని హుకుం జారీ చేశారు. వెంటనే పల్లాతో పాటు ఇతర నాయకులు అదే పనిలో నిమగ్నమయ్యారు. ఒక లాయర్, ముస్లిం మహిళ, స్టూడెంట్.. ఇలా ఒక్కొక్కర్ని పిలిపించి చంద్రబాబుతో ఫొటోలు దిగేలా చేసి.. పక్కకు తోసేశారు.

మరో మోసపూరిత డాక్యుమెంటా.?

ప్రతిసారీ విజనరీ పేరుతో హడావుడి చేసే చంద్రబాబు.. ఈ ఎన్నికల ముందు కూడా అదే పల్లవి అందుకున్నారు. గతంలో విజన్–2020 పేరుతో జనాల్ని మభ్యపెట్టిన బాబు.. ఇప్పుడు విజన్–2047 పేరుతో డాక్యుమెంట్ విడుదల చేశారు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన బాబు... తన వద్ద సలహాదారులుగా వ్యవహరించిన వారితో కలిసి.. బాబు చైర్మన్‌గా గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్(జీఎఫ్ఎస్‌టీ) పేరుతో సంస్థ ప్రారంభించారు. సదరు సంస్థ రూపొందించిన డాక్యుమెంటే ఇది. ఈ కార్యక్రమానికి వచ్చిన కొందరు విద్యావేత్తలు, నాయకులు చంద్రబాబు హడావుడి చూసి నవ్వుకున్నారు. కొందరైతే.. 2020 అయిపోయింది.. ఇప్పుడు 2047 పేరుతో హడావుడా అంటూ గుసగుసలాడుకున్నారు. 14 ఏళ్ల సీఎంగా ఉండి ఏపీని అభివృద్ధి చేయలేకపోయారు కానీ.. ఇప్పుడు ఇండియా విజన్ అని చెప్పడం విడ్డూరమంటూ ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా.. డాక్యుమెంట్‌పై సలహాలు, సందేహాలు అడిగేందుకు టీడీపీ నేతలే ప్రత్యేకంగా కొందర్ని ఎంపిక చేసుకున్నారు. వారికి ఏ ప్రశ్నలడగాలో ముందుగానే స్క్రిప్ట్ ఇచ్చేశారు. ప్రజలకు అనుమానం రాకుండా ప్రశ్నలడిగేవారిని అక్కడక్కడా కూర్చోబెట్టడం కొసమెరుపు. చంద్రబాబు తన ప్రసంగం ఆద్యంతం చర్విత చరణంగానే సాగింది. సమైక్యాంధ్రగా ఉన్నప్పుడే విశాఖని ఆర్థిక నగరంగా చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. హుద్‌హుద్ గురించి చెబుతున్నప్పుడు జనం కూడా ఎన్నిసార్లు ఇది చెబుతారంటూ అసహనం వ్యక్తం చేశారు.

ఆటో ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి



ఆటో ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మి

రోలుగుంట : వడ్డాది–నర్సీపట్నం ఆర్‌అండ్‌బీ రోడ్డులో నర్సీపట్నం వెళుతున్న ఆటో నిండుగొండ సమీపంలో గల సాయిబాబా గుడి వద్ద సోమవారం రాత్రి బోల్తాపడిన ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడగా, మరో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో 108లో వారిని నర్సీపట్నం తరలించారు. వీరిలో తీవ్రంగా గాయపడిన కొంతలం గ్రామానికి చెందిన మలిసెట్ల లక్ష్మి(40)కి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి, మెరుగైన వైద్యం కోసం విశాఖ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి అల్లుడు కేశంసెట్టి నాగేష్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి.నాగకార్తీక్ కేసు నమోదు చేసి మృతదేహానికి పంచనామా చేసి, పోస్టుమార్టంకు తరలించారు. మృతురాలికి భర్త, ఇద్దరు ఆడపిల్లలున్నారని తెలిపారు. స్వల్పంగా గాయపడిన రావికమతం మండలం కొత్తకోటకు చెందిన అయితి లక్ష్మి(30), పి.రమణమ్మ(40), ఎస్.లక్ష్మి(42) నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఎస్ఐ విలేకరులకు తెలిపారు.

ఉమ్మలాడలో చోరీ

మునగపాక : మండలంలోని ఉమ్మలాడలో మంగళవారం మూడు తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహమ్మద్ అలీ షరీఫ్ కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఉమ్మలాడ ప్రాథమిక పాఠశాల సమీపంలో తాళ్లబట్టు పార్వతీదేవి నివాసం ఉంటున్నారు. నర్సీపట్నంలో ఉంటున్న తన మనువడు పుట్టిన రోజుకు సాయంత్రం వెళ్లేందుకు తన హ్యాండ్ బ్యాగ్‌లో మూడు తులాల బంగారు ఆభరణాలతో పాటు కొంత నగదును ఉంచారు.

ఉదయం పక్కనే ఉంటున్న కుమారుని ఇంటికి వెళ్లి తిరిగి రాగా బ్యాగ్‌లోని బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురై మునగపాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ అలీ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. క్లూస్‌టీమ్ కూడా వివరాలు సేకరించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పాముకాటుకు రైతు మృతి

రావికమతం: మండలంలోని టి.అర్జాపురం గ్రామానికి చెందిన యాదగిరి అచ్చిబాబు(65) పాము కాటుకు గురై మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. గొర్రెలను మేతకు తోలుకెళ్తుండగా, శాస్త్రిగారి మామిడి తోటకు సమీపంలో పాము కాటుకు గురయ్యాడు. అక్కడికక్కడే పడిపోయాడు. సమీప రైతులు గమనించి పరిశీలించగా అప్పటికే మృతి చెందడంతో బంధువులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.

క్లుప్తంగా

జోనల్ కార్యాలయంలో నా భూమి-నా దేశం

అనకాపల్లిటౌన్: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా స్థానిక జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో మొక్కలు నాటారు. నా భూమి-నా దేశం కార్యక్రమంలో భాగంగా 80, 81వ వార్డుల కార్పొరేటర్లు కొణతాల నీలిమ, పీలా లక్ష్మీసౌజన్య, జెడ్సీ ఎస్.వెంకటరమణలు నేల తల్లికి నమస్కారం.. వీరులకు వందనం నిర్వహించారు. అంతకు ముందు అమర వీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఈఈ చిరంజీవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రజని తదితరులు పాల్గొన్నారు.

21న ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

అనకాపల్లిటౌన్: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రహదారిలోని రాజా ఆప్టికల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈ నెల 21న ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు విశాఖ శంకర్ ఫౌండేషన్ ప్రతినిధి పూసర్ల రాజా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంటి ఆపరేషన్ చేయించుకునే రోగులు ఈ నెల 20లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఆపరేషన్ అనంతరం ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 90322 23330 నంబరును సంప్రదించాల్సిందిగా కోరారు.

8 మందికి కంటి శస్త్ర చికిత్సలు


ఐవోఎల్ ఆపరేషన్ చేసుకున్న రోగులతో రవిరామ్‌జవహర్

అనకాపల్లిటౌన్: స్థానిక గవరపాలెం రోటరీ కంటి ఆస్పత్రిలో మంగళవారం 8 మందికి ఐవోఎల్ కంటి ఆపరేషన్లు జరిగాయి. ఈ సందర్భంగా రోటరీ ఆస్పత్రి చైర్మన్ రవిరామ్ జవహర్ మాట్లాడుతూ సోమవారం 38 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించగా 8 మందిని ఐవోఎల్ ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ చేసుకున్న రోగులను మూడు రోజులు ఆస్పత్రిలోనే ఉంచి వైద్య సేవలు, ఉచితంగా మందులు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యుడు కె.మల్లేశ్వరరావు, నేత్రాలయ సహాయకురాలు పి.దేవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వృక్షమిత్రుడు రాంబాబు మాస్టారుకు సేవా పురస్కారం

రోలుగుంట: వృక్ష మిత్ర వ్యవస్థాపకుడు అప్పన రాంబాబు మాస్టారు సేవా పురస్కారం అందుకున్నారు. నర్సీపట్నం, చోడవరం నియోజకవర్గాల్లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పలు జాతులకు చెందిన లక్ష మొక్కలు నాటించి, వాటి సంరక్షణ కోసం సొంత నిధులతో వలంటీర్లను నియమించారు. తాజాగా మరో 50 వేలు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సేవలు గుర్తించిన నర్సీపట్నం ఆర్డీవో హెచ్.జయరాం మంగళవారం సేవా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాస్టారు మాట్లాడుతూ తనకు ఉన్నతాధికారులతో పాటు అన్ని వర్గాల సహకారంతో వృక్ష సంపద సంరక్షణకు కృషి చేస్తున్నానన్నారు.

అనకాపల్లి సినిమాలు

బేబి	:	రాజా
భోళాశంకర్	:	సత్యనారాయణ స్క్రీన్-1
ఉస్తాద్	:	సత్యనారాయణ స్క్రీన్-2
జైలర్	:	షిర్డిసాయి
భోళాశంకర్	:	పర్తిసాయి
భోళాశంకర్	:	వెంకటేశ్వర
భోళాశంకర్	:	శ్రీసత్య
బ్రో	:	రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 21 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-2 యూనిట్లు, బీ పాజిటివ్-5 యూనిట్లు, ఓ పాజిటివ్-13 యూనిట్లు, ఏబీ పాజిటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య (9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా మంగళవారం 231 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 169 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(08924223595)ని సంప్రదించవచ్చు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601


కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగుర వేసిన ఎంపీపీ కలగా లక్ష్మి


కశింకోట సెయింట్ జాన్స్ స్కూల్లో జాతీయ జెండా రంగుల దుస్తులతో విద్యార్థుల విన్యాసం


ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో మాట్లాడుతున్న ఎంపీపీ గొర్లి సూరిబాబు


తాళ్లపాలెం హైస్కూల్లో జెండా ఎగురవేస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు లగిశెట్టి భవాని


తాళ్లపాలెంలో స్వాతంత్య్ర వేడుకల్లో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు శ్రీధర్‌రాజు

ఎగురుతున్న జెండా మనదే

77వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఊరూవాడా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. దేశం మనదే.. తేజం మనదే.. ఎగురుతున్న జెండా మనదే.. అంటూ చిన్నారుల దేశభక్తి గీతాలతో ప్రతి ఊరూ మార్మోగింది. విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు వేడుకగా స్వాతంత్య్ర దినాన్ని నిర్వహించాయి. ప్రధాని మోదీ పిలుపు మేరకు చాలా మంది తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, సెల్ఫీలు తీసుకున్నారు.

అనకాపల్లిటౌన్: పట్టణ, మండలంలో ఊరూరా స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. 77వ స్వాతంత్య్ర దినోత్సవంలో భాగంగా మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏవో శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్య్ర సమర యోధుల త్యాగాలను గుర్తు చేశారు.

- సబ్ జైల్‌లో జిల్లా ఉపకారాగార అధికారి బి.కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, జైళ్ల శాఖ చేపట్టిన అభివృద్ధి, ఖైదీల సంక్షేమానికి తీసుకున్న సంస్కరణలను వివరించారు. అంతకు ముందు జైల్లో ఖైదీలకు సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేశభక్తి గీతాలు, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులందించారు. అసోసియేషన్ వ్యవస్థాపకుడు బల్లా నాగభూషణం పాల్గొన్నారు.
- వేల్పులవీధి బాలికోన్నత పాఠశాలలో చదివి ట్రిపుల్ ఐటీలో సీటు పొందిన భవానీకి రూ.20 వేలు నగదును ఎస్‌ఎంసీ చైర్మన్ విల్లూరి హరికృష్ణ అందించారు. 83వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి జాజుల రమేష్, హెచ్‌ఎం హేమలత పాల్గొన్నారు.
- స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్‌ఏఆర్‌ఎస్)లో ఏడీఆర్ పి.వి.జగన్నాథరావు త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు.
- కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో స్వాతంత్య్ర సమర యోధుని కుమారుడు శిష్టా జోగారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పార్టీ నేతలు ఐ.ఆర్.గంగాధర్, దాసరి సంతోష్, కట్టమూరి నూక అప్పారావు, రాంప్రసాద్, మళ్ల శివకుమార్, షేక్ ఆలీపాల్గొన్నారు.
- స్థానిక నెహ్రూచౌక్‌లో బీఆర్ అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్టీఐ మాజీ కార్యదర్శి హేమసుందర్ జెండాను ఎగరవేశారు.
- డీసీఎంఎస్ ఆవరణలో చైర్మన్ పల్లా నర్సింగరావు జాతీయ జెండాను ఎగురవేశారు. సంస్థ డైరెక్టర్ పి.డి.నర్సింగరావు, బొడ్డు గణపతి పాల్గొన్నారు.
- డైట్ ఇంజినీరింగ్ కళాశాలలో చైర్మన్ దాడి రత్నాకర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ వైకుంఠరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.
- స్థానిక జామి మసీదులో ముస్లిం సోదరులు స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, స్వీట్లు పంచారు.
- ఉడ్‌పేట హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్ ఆవరణలో స్కూల్ కరస్పాండెంట్ గిరీష్‌కుమార్ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో అలరించారు.
- నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్య్రం ఎందరో పోరాటయోధుల త్యాయగ ఫలమని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక రింగ్‌రోడ్డు లక్ష్మీనారాయణనగర్‌లోని తన కార్యాలయం వద్ద స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య రాంబాబు, 80వ వార్డు ఇన్‌చార్జి కొణతాల భాస్కర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ శిలపరశెట్టి బాబీ, పార్టీ నేతలు వియ్యపు శ్రీనివాస్‌యాదవ్, రేబాక మధుబాబు, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.
- స్థానిక గాంధీనగరం బీసీ వసతి గృహంలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. బీసీ వెల్ఫేర్ అధికారి సత్యనారాయణ, వార్డెన్ శ్రీను, పార్టీ నేతలు పాల్గొన్నారు.

కశింకోట: మండలంలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కలగా లక్ష్మి జెండాను ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. ఎంపీడీవో వి.వి.రవికుమార్, ఏవో ఎ.ఎ.ఖాన్ పాల్గొన్నారు.

- తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.సత్యనారాయణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ఎ.ఆదినారాయణరెడ్డి జెండా ఎగుర వేశారు.
- తాళ్లపాలెం హైస్కూల్లో ఎంపీటీసీ సభ్యురాలు లగిశెట్టి భవాని జెండా ఆవిష్కరించగా, జెడ్పీటీసీ సభ్యుడు దంతులూరి శ్రీధర్‌రాజు, హెచ్‌ఎం విజయలక్ష్మి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి లగిశెట్టి గణేష్ పాల్గొన్నారు.
- తాళ్లపాలెం గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి కాండ్రేగుల జగన్నాథం ఆధ్వర్యంలో జెండా ఎగుర వేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.
- కశింకోటలోని సెయింట్ జాన్స్ స్కూల్లో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగుర వేసి విద్యార్థులు పలు విన్యాసాలు ప్రదర్శించారు.
- ప్రధాని మోదీ పిలుపు మేరకు కశింకోటలో బీజేపీ జిల్లా కోశాధికారి ఎం.ఎం.నాయుడు, తదితరులు తమ ఇళ్లపై జాతీయ జెండాలను ఎగుర వేశారు.
- తాళ్లపాలెంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొన్నగంటి అప్పారావు ఆధ్వర్యంలో స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించి జెండా ఎగుర వేశారు.

కొత్తూరు మేజర్ పంచాయతీలో..

మండలంలోని కొత్తూరు మేజర్ పంచాయతీలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయం, ముస్లిం కాలనీ ముత్రాసి స్కూల్, రామాపురం కాలనీ, కృష్ణాపురం, కొత్తూరు ఎంపీపీ స్కూళ్లలో సర్పంచ్ సప్పారపు లక్ష్మీప్రసన్న జాతీయ జెండాని ఎగురవేశారు. స్వాతంత్య్ర దినోత్సవ ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు పీఎస్ఎస్ఎన్ జోసెఫ్, ఎంపీటీసీలు మురుగుతి సంతోషికుమారి, వెలుగుల లక్ష్మి, వార్డు సభ్యులు అనపర్తి శ్రీనివాసరావు, తాడి చక్రవర్తి, నీటిపల్లి రాజు, శ్రీధర్, నల్లగొండ యేసు, పెదపాటి సతీష్, మాసా లోవకుమారి, పంచాయతీ కార్యదర్శి రమాకుమారి, వలంటీర్లు పాల్గొన్నారు.

సత్యనారాయణపురంలో..

సత్యనారాయణపురం కనకదుర్గమ్మ ఆలయంలో మాజీ సైనికోద్యోగి నారిపల్లి సత్యారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కోరుకొండ సాంబశివరావు, బోయిన రమణాజీ, మేడిశెట్టి సత్తిబాబు, ఆలయ కమిటీ అధ్యక్షుడు యడ్ల త్రినాథరావు, ప్రధాన అర్చకుడు స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు.

- కశింకోటలో మాజీ సైనికులు, కుటుంబ పింఛన్‌దారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మాజీ సబ్ లెఫ్టినెంట్ ఎం.అహ్మద్, మండల మాజీ సైనికుల సంఘం మండల అధ్యక్షుడు గొంతిన రమణ, కార్యదర్శి గొన్నాబత్తుల సత్యారావు, కొటారి సత్యారావు, కరణం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో..

అనకాపల్లి రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరికీ సమాన స్వేచ్ఛ, అవకాశాలు ఉండే ప్రజాస్వామ్యాన్ని బాపూజీతో పాటు స్వాతంత్య్ర సాధకులు కలగన్నారని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ ఆశయాలను నెరవేర్చేందుకు దేశ పౌరులంతా కృషి చేయాలన్నారు. ఎంపీడీవో కేవీ నరసింహారావు, తహసీల్దార్ గంగాధరరావు, ఈవో పీఆర్డీ కె.ధర్మారావు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీరామమూర్తి, ఎంఈవోలు కె.కోటేశ్వరరావు, కె.చిట్టిబాబు, ఉపాధి పథకం ఏపీవో సుప్రియ, ఎంపీడీవో, తహసీల్దార్, ఉపాధి హామీ ఏపీవో కార్యాలయాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయస్థానంలో


న్యాయస్థానంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంగరాజు, నాయమూర్తులు ప్రదీప, విజయలక్ష్మి

అనకాపల్లిటౌన్: అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక న్యాయస్థానంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంగరాజు స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్‌వారి బానిస సంకెళ్ల నుంచి స్వాతంత్య్రం సాధించేందుకు ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప, రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి విజయలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాయిలక్ష్మణ్, కార్యదర్శి సురా శ్రీనివాసు, ఉపాధ్యక్షుడు రమణ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సాయిరాం, రామచంద్రరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


జమాదులపాలెంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సర్పంచ్ రాజ్యలక్ష్మి


తాళ్లపాలెంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొన్నగంటి ఆధ్వర్యంలో జెండా ఎగుర వేత


జాతీయ జెండాను ఆవిష్కరించిన దాడి రత్నాకర్


డైట్ కళాశాలలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న చైర్మన్ రత్నాకర్


సబ్‌జైల్లో ఖైదీలకు సర్టిఫికెట్లు అందిస్తున్న కృష్ణారావు


జామి మసీదులో ముస్లిం సోదరులు




తాళ్లపాలెం గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి కె.జగన్నాథం ఆధ్వర్యంలో జెండాకు గౌరవ వందనం


కశింకోటలో జాతీయ జెండా ఆవిష్కరణలో మాజీ సైనికోద్యోగులు


కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న శిష్టా జోగారావు


డీసీఎంఎస్ ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ పల్లా నర్సింగరావు

ఆర్‌ఏఆర్‌ఎస్‌లో త్రివర్ణపతాకానికి సెల్యూట్ చేస్తున్న ఏడీఆర్ జగన్నాథరావు

పంచాయతీలో నగదు రహిత చెల్లింపులు


నగదు రహిత చెల్లింపుల క్యూఆర్ కోడ్‌ని ప్రదర్శిస్తున్న ఎంపీపీ కలగా లక్ష్మి, అధికారులు


కశింకోట: మండలంలోని ఉగ్గినపాలెం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నగదు రహిత చెల్లింపులు ప్రారంభమయ్యాయి. స్వాతంత్య్ర దినోత్సవం నుంచి పంచాయతీ కార్యాలయాల్లో నగదు రహిత చెల్లింపులు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో తొలిసారిగా ఉగ్గినపాలెంలో నగదు రహిత చెల్లింపు విధానాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఎంపీపీ కలగా లక్ష్మి ప్రారంభించారు. ఇంటి పన్నులు, నీటి పన్నులు, ఇతర చెల్లింపులను పేటీఎం, గూగుల్‌పే వగైరా డిజిటల్ విధానంలో చెల్లింపులు జరపాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడు, ఎంపీడీవో వి.వి.రవికుమార్, పరిపాలనాధికారి ఎ.ఎ.ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగిని మానసకు సత్కారం


పల్లపు సోమవరంలో మానసను సత్కరిస్తున్న గ్రామస్తులు

కశింకోట: మండలంలోని పల్లపు సోమవరం గ్రామానికి చెందిన మహిళ మానస ఈ ప్రాంతం నుంచి తొలిసారిగా ఇండియన్ ఆర్మీలో చేరి మూడేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు. మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని ఆమెను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ గొంతిన శ్రీనివాసరావు దుశ్శాలువా కప్పి జ్ఞాపికను అందించారు. తమ ప్రాంతం నుంచి ఆర్మీలో చేరిన తొలి మహిళగా మానసను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని, ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గ్రామానికి, తద్వారా రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సర్పంచ్ గొంతిన నాగరత్నం, పాల సంఘం అధ్యక్షుడు గూడెపు ప్రకాష్, స్థానికులు గొంతిన నాయుడుబాబు, తాడేలు సూరిబాబు, నారిపల్లి ప్రసాద్, కర్రి నాగసత్యశ్రీను తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు నగదు బహుమతులు


శరణ్యకు నగదు అందజేస్తున్న స్థానిక నాయకులు

రాంబిల్లి : పంచదార్ల ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ నాయకులు నగదు బహుమతులు అందజేశారు. మంగళవారం ఇక్కడి పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా టెన్త్ ఫలితాల్లో 553 మార్కులు సాధించిన ఎం.శరణ్యకు రూ.10వేలు, 539 మార్కులు సాధించిన హర్షితకు రూ.5వేలు, 533 మార్కులు సాధించిన వంశీకి రూ.3వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధూళి అమ్మాజీ రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు చందకరాజు, సూరిబాబు, సత్యనారాయణ, చిన్నారావు పాల్గొన్నారు.

పంచాయతీల్లోనూ డిజిటల్ చెల్లింపులు

సబ్బవరం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇకపై ప్రభుత్వానికి చెల్లించే ఫీజులు, చెల్లింపులకు నగదు రహిత యూపీఐ,డిజిటల్ ఆధారిత చెల్లింపులు చేయవచ్చని ఈవోఆర్‌డీ మహేష్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం పంచాయతీల్లో ఇంటి పన్నులు, భవన నిర్మాణ ఫీజులు, లైసెన్స్ ఫీజు వంటి అనేక చెల్లింపులు నగదు రూపంలో మాత్రమే జరుగుతున్నాయన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో యూపీఐ, డిజిటల్ ఆధారిత చెల్లింపులు ప్రారంభించిందని ఎంపీపీ సూర్యకుమారి చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు దాడి ఝాన్సీలక్ష్మీరాణి, చొక్కాకుల గోవింద్ పాల్గొన్నారు.

ఈదురుగాలులకు కూలిన చెట్టు


మెయిన్‌రోడ్డులో కూలిన చెట్టు

కోటవురట్ల: ఈదురు గాలులకు కై లాసపట్నం శివారు మెయిన్‌రోడ్డులో ఎండిపోయిన ఓ చెట్టు కూలిపోయింది. ఎండిన చెట్టుకొమ్మకు పిచ్చిపాదలు అల్లుకుపోవడంతో గాలులకు నేలకూలింది. రోడ్డుకు అడ్డుగా పడిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. కొందరు వ్యక్తులు చెట్టును పక్కకు తొలగించడంతో రాకపోకలు కొనసాగాయి. రహదారుల వెంబడి ఉన్న ఎండిన భారీ వృక్షాలను తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎస్ఈజెడ్ కాలనీలో రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న యువకులు

అచ్యుతాపురం : స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని ఎస్ఈజెడ్ కాలనీలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 95 మంది రక్తదానం చేశారు. మెరైన్ పోలీస్ ఎస్ఐ కొల్లి రమణ, ఆర్.విజయ్, ఎ.దేముడు పాల్గొన్నారు.

క్రీడాకారులకు మెమెంటోలు


క్రీడాకారులకు జ్ఞాపికలు అందిస్తున్న బ్యాడ్మింటన్ క్లబ్ చైర్మన్ నగేష్

అచ్యుతాపురం(అనకాపల్లి): బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో భాగంగా ఈ నెల 12, 13వ తేదీల్లో గోపాలపట్నంలో చక్కని ప్రదర్శన కనబరిచిన నునపర్తి క్రీడాకారులకు, కోచ్ రమేష్‌కు మంగళవారం శ్రీరామా బాల్ బ్యాడ్మింటన్ క్లబ్ చైర్మన్ నగేశ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పదో తరగతి ఫలితాల్లో మెరుగైన మార్కులు సాధించిన జ్యోత్స్నకు మెమెంటో అందజేశారు.

దేశమంతటినీ ఏకం చేసిన వ్యక్తి గాంధీజీ


గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్: జాతి పిత మహాత్మా గాంధీ వల్లే దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక కుంచావారివీధిలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ అహింసామార్గంలో బ్రిటీష్ వారిని గడగడలాడించారన్నారు. దేశం మొత్తాన్ని ఒక తాటిపైకి తెచ్చి దేశ ప్రజల్లో స్వాతంత్య్రం పట్ల చైతన్యాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ దేశ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం చొరవ వలనే ప్రతి భారతీయుడు జాతీయజెండాను తన ఇంటిపై ఎటువంటి ఆంక్షలు లేకుండా ఎగురవేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో 80, 81వ వార్డుల కార్పొరేటర్లు కొణతాల నీలిమ, పీలా లక్ష్మీసౌజన్య, వార్డు ఇన్‌చార్జిలు కొణతాల భాస్కర్, పీలా రాంబాబు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ శిలపరశెట్టి బాబీ, పార్టీ నేతలు శివ సత్యనారాయణ, దాడి ఈశ్వరరావు, బొడ్డపాటి చిన్న రాజారావు, గాలి మోదునాయుడు, ఆళ్ల ప్రవీణ్, విల్లూరి ప్రసాద్, మోహన్, బ్రహ్మాజీ, ఆడారి రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


వివిధ పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులు

మునగపాక: విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని నాగులాపల్లి సర్పంచ్ జామి చినమ్మలు కోరారు. మ్యాజిక్‌బస్ ఆధ్వర్యంలో మునగపాక, అచ్యుతాపురం,పరవాడ మండలాల పరిధిలోని పిల్లలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం బహుమతులు అందజేశారు. చినమ్మలు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కష్టపడి చదువుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందన్నారు. పీఎంసీ చైర్మన్ బాపునాయుడు, వైస్ ఎంపీపీ చిందాడ దేవి, వైస్ చైర్మన్ సూర్య, మ్యాజిక్ బస్ డీపీఎం ఆనందరావు, క్లస్టర్ మేనేజర్ శ్రీ లక్ష్మి, అకడమిక్ ఎడ్యుకేటర్ రేవతి, లైఫ్ స్కిల్ ఎడ్యుకేటర్ సంతోషి, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ సంతోషి పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి :
9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com